విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 10, ఏప్రిల్ 2023

విద్యుత్ తీగలు తెగపడి రెండు పశువులు మృతి

అధికారుల నిర్లక్ష్యం పై సర్పంచ్ ఆగ్రహం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని నేరమెట్ల గ్రామంలో విద్యుత్ తీగలు తెగపడంతో గ్రామానికి చెందిన మంగలి గోపాల్ అనే వ్యక్తికి చెందిన రెండు పాలిచ్చే ఏనుములు ఆదివారం విద్యుత్ షాక్ గురై మృత్యువాత పడ్డాయి. పాలిచ్చే ఎనుములను నమ్ముకుని గోపాల్ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు రెండు ఏ నుములు కూడా మృత్యువాత పడడంతో వారి కుటుంబం జీవనోపాధిని కోల్పోయింది. రెండు ఏనుము లు విలువ లక్ష రూపాయలు ఉంటుందని తమ కుటుంబానికి న్యాయం చేయాలని గోపాల్ తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై గ్రామ సర్పంచ్ యోగేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటన జరిగిందని గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని గత ఏడు నెలలుగా తమ గ్రామానికి లైన్మెన్ లేరని అన్నారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎనుముల మృత్యువాత పడ్డాయని బాధిత కుటుంబాలకు పరిహారం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన తెలిపారు

పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ నేత

విశాలాంధ్ర-పెనుకొండ : సత్యసాయి జిల్లా పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని పులేకమ్మ దేవస్తానం నందు ఆదివారం పెనుకొండ లోని ఎగువగడ్డ కు చెందిన సాయిప్రసాద్ కుమారుడు కృష్ణ ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పూజా కార్యక్రమం అనంతరం సవితమ్మను వారు ఘనంగా సన్మానించారు ఆమెతోపాటుగా అనేకమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోచ్ రవీంద్ర అసభ్యకృత్యాలపై ఉన్నతాధికారులు స్పందించాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ క్రీడాభివృద్ధి సంస్థకు చెందిన ఖేలోఇండియా ఫెన్సింగ్ కోచ్ రవీంద్ర అసభ్యకం కృత్యాలు, అనైతిక కార్యకలాపాలు క్రీడాకారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తద్వారా వారి శిక్షణకు తీవ్ర నష్టం జరుగుతున్నట్లు సీపీఐ అనుబంధం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి,చిరంజీవి సంయుక్తంగా పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.ఖేల్ ఇండియా పెన్సింగ్ కోచ్ రవీంద్ర విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అనైతిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని ఆరోపించారు.ఈ నేపథ్యంలో క్రీడాశిక్షణ పొందుతున్న క్రీడాకారులు వారి తల్లితండ్రులు జిల్లా కలెక్టర్ సహా సంభందిత మేనేజింగ్ డైరెక్టర్ కు లిఖిత పూర్వకంగా తెలియజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు.అతనిపై చర్యలు తీసుకోకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు.పాఠశాల క్రీడల్లో గెలిచిన క్రీడాకారులను ఓడించిన కోచ్ రవీంద్ర పై క్రీడాకారులు వారి తల్లి దండ్రులు ఫిబ్రవరిలో రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ ఎండి సహా జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదుపై సంభందిత అధికారులు ఎందుకు స్పందించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర అధికారులు విచారణకు ఆదేశించడంతో జిల్లా అధికారులు విచారణ జరిపి రాష్ట్ర అధికారులకు నివేదిక సైతం పంపించారన్నారు.క్రీడాకారులు పిర్యాదు చేసి నెలన్నర గడుస్తున్నా అవినీతి,అక్రమాల కోచ్ పై నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఈ విషయంలో న్యాయం కోసం పలువురు క్రీడాకారులు ఏఐఎస్ఎఫ్ ను కలసి మద్దతు కోరారన్నారు.రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులు వెంటనే స్పందించి కోచ్ రవీంద్రను సస్పెండ్ చేసి నూతన కోచ్ ను నియమించాలన్నారు.జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ చెర్మెన్ గా ఉన్న కలెక్టర్ స్పందించి క్రీడాకారులకు న్యాయం చేయాలని తెలిపారు. ఫెన్సింగ్ కోచ్ రవీంద్రను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

జనసంద్రంగా శింగనమల

విశాలాంధ్ర-శింగనమల: యువగళం పాదయాత్రతో నియోజకవర్గ కేంద్రమైన శింగనమల మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో జనసమూహాలతో కిక్కిరిసిపోయింది. యువగలం పాదయాత్రకు జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేసవిలో మండే ఎండలను సైతం లెక్కచేయకుండా మహిళలు కార్యకర్తలు ఉత్సాహంతోయువ గలం పాదయాత్రలో పాల్గొన్నారు. సింగనమల మండల కేంద్రంలోని నమాజ్ కట్ట నుండి ఊరు చివర వరకు ఫ్లెక్సీలతో నిండిపోయింది. డ్రమ్స్ ల వాయిద్యాల ముందు కార్యకర్తల నాట్యాలతో బాణాసంచా కాల్చుతూ పూల వర్షంతో పాదయాత్ర ముందుకు సాగిపోయింది.

కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర-గుంతకల్లు : స్థానిక బిటి పక్కిరప్ప భవనం సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతిని ఘనంగా జరిపారు.ఆదివారం సిపిఐ నాయకుల సమక్షంలో ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన వహించారు. అనంతరం చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి.జగదీష్ మాట్లాడుతూ...సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, విజయవాడ రౌడీలా గుండెల్లో జనసేవాదళ్ స్థాపించి రైళ్లు పరిగెత్తించి స్ఫూర్తి ప్రదాత, కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, మహా మనిషి, యావద్ ఆస్తిని పేదలకు పంచిన త్యాగశీలి, ధనిక పేద తేడాల్లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తి కామ్రేడ్ "చంద్ర రాజేశ్వరరావు" అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ,ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్: భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు నేటి కమ్యునిస్టు నేతలకు ఆదర్శప్రాయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఆపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా పార్టీ శ్రేణులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాఫర్ మట్లాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు కమ్యునిస్టు పార్టీకి చేసిన సేవలు భావి నాయకులకు ఆదర్శమన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శిగా దీర్ఘకాలం పనిచేసి ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడని గుర్తు చేసుకున్నారు. పేదల పక్షాన అలుపెరగని పోరాటాలు చేసిన మహనీయుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవ రెడ్డి, లింగమయ్య,రమణ, సంతోష్ కుమార్, రాజేష్ గౌడ్,నగర సహాయ కార్యదర్శి అల్లీపీర, కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య,రామాంజినేయులు, గాదిలింగ,శ్రీనివాసులు, చాంద్ బాష, రహంతుల్లా, మునాఫ్, రాజు, ఎఐటియుసి నాయకులు కృష్ణుడు,శ్రీనివాసులు, ఎఐవైఎఫ్ నాయకులు మోహన్ కృష్ణ,శ్రీనివాసులు, నిఖిల్ పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే స్వరంగం వద్ద ఆదివారం సాయంకాలం గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందాడు వయస్సు 45 మృతుడు లయన్స్ షర్టు పంచ ధరించి ఉన్నాడు ఈ మృతి చెందిన సంఘటనను కొత్తచెరువు ఎస్ఐ లింగన్నకు తెలియడంతో హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం తెలియజేయడంతో వారు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపూర్‌కు తరలించారు

నిరుపేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే 49 వరోజుల నుండి ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ వద్ద భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యనిర్వహకకార్యదర్శి సవితమ్మ ఎంతమంది నిరుపేదలకు ఐదు రూపాయలకే ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటు చేసినందున ఎంతో సంతృప్తినిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబుల్ రెడ్డి వెంకటేష్ ప్రసాద్ త్రివేంద్ర సూరి శ్రీరామ్ యాదవ్ పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మృతికి నివాళి

విశాలాంధ్ర-గుంతకల్లు: ఎన్నో ఉద్యమ పోరాటాలలో 1978లో నుండి కీలక పాత్ర వహించిన కామ్రేడ్ సాదక్ వలి (69) అతను ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ సిపిఐ పార్టీలో చురుకుగా పోరాటాల్లో ముందుండి పనిచేశాడని ఆయన నేడు మృతి చెందడం పార్టీకే తీరని లోటు బాదాకరం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సాదక్ వలి ప్రాదివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ ,సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

విశాంలాంధ్ర-యాడికి : మండల కేంద్రం లోని జామియా మసీద్ లో ఆదివారం ముస్లిం సోదరులకు జామియా మసీద్ ముత్తు వల్లి చిక్కేపల్లి ఫకృద్దీన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్ ఉపవాస దీక్షపరులకు జమాత్ కు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా చిక్కేపల్లి ఫకృద్దీన్ మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్ మాసమని నెలవంక చూసినప్పటి నుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపడతారు. సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా వారు ఖీర్ (పాయసం), బిరియానీ మామిడితో స్వీట్లు ప్రత్యేక వంటకాలు ఆరగిస్తారు. తెల్లవారుజామున ఆహారం తీసుకోవడాన్ని' సహర్' అనీ, సాయంత్రం ఉపవాస వ్రతదీక్ష విరమణలో తీసుకునే ఆహారాన్ని ' ఇఫ్తార్' అని అంటారు. అంటే రంజాన్ నెలలో ప్రతిరోజు సూర్యోదయం పూర్వం నుంచి సూర్యాస్తమయం వరకు సుమారు 13 గంటలుపాటు కఠిన ఉపవాసదీక్షలు పాటిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ముత్తు వల్లి , మిడుతూరుమహమ్మద్ రఫీ, రహమతుల్లా, సులేమాన్, హాజీవలి, నిజాముద్దీన్, కాదర్ వలి , హాజీ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు తరలిన రైతన్నలు

విశాలాంధ్ర-కనేకల్లు: కనేకల్ మండలం నుండి నారా లోకేష్ చేపట్టిన యువగళం రైతు సదస్సుకు భారీగా తరలి వెళ్లిన రైతులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా, సింగనమల, గార్లదిన్నె మండలం జంబులదిన్నె సమీపంలో యువగలం పాదయాత్ర, మరియు రైతు సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కనేకల్ మండలం లోని అన్ని గ్రామాల నుండి భారీగా తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రైతులు తరలి వెళుతున్నారని మండల కన్వీనర్ లాలెప్ప, తెలుగు రైతు సంఘం అధ్యక్షులు తెలియజేశారు. తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్, రైస్ మిల్ చంద్ర, బసవరాజ్, మరియప్ప, కల్వకుర్తి సుదర్శన, వన్నారెడ్డి, మాల్యాం ప్రభాకర్, తెదేపా నాయకులు మండల యూత్ అధ్యక్షులు నవీన్, ముజ్జు, మారుతి ప్రసాద్, జలంధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనంత ఆశాజ్యోతి జయంతి

విశాలాంధ్ర- శెట్టూరు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని దళిత యువ నాయకుడు ఎమ్మెస్ రాయుడు, ఆర్ డి టి ఏ టి ఎల్ భాష పేర్కొన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా ఫాదర్ విన్సెంట్ ఫెరర్ విగ్రహానికి మహిళా సంఘాలు యువకులు ఆధ్వర్యంలో పూలమాలేసి ఘనంగా జయంతి వేడుక నిర్వహించారు. ఆర్ డి టి పాఠశాలలు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం కరువు జిల్లా అయిన అనంతపురంకు వచ్చి ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిన వర్గాలకు చెందిన ప్రజలకు నేను ఉంటానని జీవితాలకు వెలుగులు నిలబడుతూ విద్యాపరంగా వైద్యం పరంగా జీవన స్థితిగతుల పరంగా భూగర్భ జలాలు పెంపు వరంగా ప్రభుత్వం దీటుగా నిరుపేదలందరికీ గృహాలు నిర్మించి జిల్లాలో ప్రజల్లో ఒక దేవుడిగా నిలిచిపోయాడని వారు కొనియాడారు. ఉపాధ్యాయుడు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ వన్నూరు స్వామి,పి ఎల్ తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ బాబురావు, గౌరయ్య, వెట్టి తిప్పే స్వామి, లక్ష్మీనారాయణ,ఆర్డిటి సిబ్బంది వరలక్ష్మి, పద్మావతి, కే వన్నూరు స్వామి, మహిళా సంఘ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు

కనగానపల్లి: భారతదేశంలో మొదటి ఎడారి రాజస్థాన్ తరువాత ఎడారి మరియు కరువు జిల్లా అయినా అనంతపురం జిల్లాలో దళిత గిరిజనులకు కూడు గూడు గుడ్డ విద్య వైద్యం అందించిన మహనీయుడు డాక్టర్ ఫాదర్ ఫెర్రర్ గారికి 104 జయంతి సందర్భంగా ముక్తాపురం గ్రామంలో పూలమాలలు ఉమెన్స్ సెక్టర్ డైరెక్టర్ విశాల్ ఫెర్రర్ మాట్లాడుతూ పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తూతదితరులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్పందించు సహాయం అందించు కార్యక్రమం విజయవంతం చేశారు. మామిళ్ళపల్లి ఏరియా గురుమూర్తి ఎటి ఎల్, సి ఓ భారతి, సి డి సి నెంబర్ పి నారాయణ, లోకమ్మ లక్ష్మీదేవి నరసమ్మ వసంత వరలక్ష్మి నరసింహమూర్తి ధనప్ప తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవలు మరువలేనివని ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి సర్పంచ్ రాధా నాగరాజు తెలిపారు ఫాదర్ ఫెర్రర్ 103వ జయంతి వేడుకలను కొత్తచెరువులోని కార్యాలయంలో మామిళ్ళకుంట క్రాస్ బైరాపురం క్రాస్ లో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరువు జిల్లా ఆయన అనంతపురంలో ఆర్డిటి సమస్త నెలకొని గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుపేదల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు ఆయనను గ్రామాల్లోని ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు స్పందించి సహాయం అందించు అనే కార్యక్రమాన్ని నెలకొని ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ సుధాకర్ మరియు ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు

ఉరవకొండ: ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని నెరమెట్ల గ్రామ సర్పంచ్ యోగేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం ఫాదర్ ఫెర్రర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల యొక్క ప్రజలను చైతన్యవంతం చేయడంలోనూ వారిని ఉన్నత విద్యావంతులు చేయడానికి పె ర్రర్ విశేష కృషి చేశారన్నారు వికలాంగులు, బుద్ధి మాంద్యం పిల్లలు, మరియు మహిళల యొక్క అభివృద్ధికి ఆర్డిటి సంస్థ ఎనలేని సేవలు అందించింది అన్నారు. నిత్యం కరువు కాటకాలకు గురవుతున్న అనంతపురం జిల్లాలో ఫాదర్ ఫెర్రర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరువలేని వన్నారు అన్నారు. ఆయన యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా కొనసాగించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో ఆర్ డి టి సంస్థ సేవ కోసం గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న హుండీ ని సర్పంచ్ ఆధ్వర్యంలో లెక్కించారు

తాడిపత్రి: పట్టణంలోని ఆర్డిటి క్రికెట్ క్యాంపు ఆవరణంలో ఆదివారము ముఖ్యఅతిథి దామోదర్ రెడ్డి, సీనియర్ కోచ్ సాదక్ వలి, కోచ్ భార్గవ్ ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు మరువలేని అన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా ప్రజలకు ఉచిత విద్యా, వైద్యం, గృహ నిర్మాణం, రైతులకు బోర్లు వేయించి, చెక్ డ్యాములు నిర్మించి ఇలా ఎన్నో సేవలు చేసి కనిపించే దేవుడయ్యాడు. అలాగే క్రీడా కారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఒక క్రీడా సేవా విభాగాన్ని ఏర్పాటుచేసి ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దారన్నారు. ఆయన మృతి అనంతరం కూడా ఆయన కుమారుడు సేవలు కొనసాగించడం ఎంతో గొప్పతనం అని కొనియాడారు. అనంతరం చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల కేంద్రంలోని. ఆర్డిటి పాఠశాల నందు ఆదివారము ముఖ్యఅతిథి ఆర్డిటి డైరెక్టర్ దాదా సిపిఐ అనుబంధ సంఘం నాయకులు చెన్న రాయుడు ఆధ్వర్యంలో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు మరువలేని అన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా ప్రజలకు ఉచిత విద్యా, వైద్యం, గృహ నిర్మాణం, రైతులకు బోర్లు వేయించి, చెక్ డ్యాములు నిర్మించి ఇలా ఎన్నో సేవలు చేసి కనిపించే దేవుడయ్యాడు. అలాగే క్రీడా కారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఒక క్రీడా సేవా విభాగాన్ని ఏర్పాటుచేసి ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దారన్నారు. ఆయన మృతి అనంతరం కూడా ఆయన కుమారుడు సేవలు కొనసాగించడం ఎంతో గొప్పతనం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో. ఎస్టిఎల్ వసంత సీఓ యశోద వెంకటలక్ష్మి రామాంజులమ్మ సుంకన్న ఓంకారి పాల్తూరు గ్రామంలో స్థానిక ఆర్డిటి పాఠశాల నందు సర్పంచ్ బ్యులారాణి రాజశేఖర్ స్థానిక మహిళలు యువకులు అందరు కలిసి ఫాదర్ విగ్రహానికి పూలమాలలు వేశారు

నేమకల్లు వైసీపీ ఎంపీటీసీ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర బొమ్మనహళ్: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నాలుగేళ్ల దుష్టపాలనను భరించలేక, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అవినీతి, అక్రమాలను సహించలేక ఈ రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరమని నమ్మి వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఆయన యువగళం పాదయాత్ర వద్ద రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులను తెలుగుదేశం పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొమ్మనహాల్ మండలం, నేమకల్లు వైసీపీ ఎంపీటీసీ చిక్కన్న తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామన్నారు. అలాగే దర్గాహెూన్నూరు వైసిపి మాజీ ఎంపీటీసీ వన్నప్ప కూడా టీడీపీలో చేరారన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆది నుండి బడుగుల పార్టీగా గుర్తింపు ఉందన్నారు. తమ పార్టీలోకి బీసీ, దళిత వైసీపీ నేతలు చేరడం వల్ల గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో బడుగుల నాయకత్వం బలోపేతం అవుతుందన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి యథేచ్ఛగా సహజ వనరులను దోచుకోవడంతో పాటు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని కాలవ ఆరోపించారు. కర్ణాటక నుండి పెద్ద ఎత్తున మద్యాన్ని రాయదుర్గంలో ఏరులై పారిస్తున్నాడన్నారు. వేదవతి/హగరి నది ఇసుకను అక్రమంగా రాత్రిళ్లు బళ్లారి, బెంగళూరు నగరాలకు తరలిస్తున్నాడన్నారు. ప్రతి చోటా దోపిడి, ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న కాపు రామచంద్రారెడ్డి కబంధ హస్తాల నుండి రాయదుర్గాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే వైసీపీ బడుగు నేతలు టీడీపీలోకి రావడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. ప్రజలకు మేలు చేయాలనుకునేవాళ్లు రాయదుర్గం బాగుండాలి, బాగుపడాలని కోరుకునే వాళ్లు తెలుగుదేశం పార్టీలోకి రావాలన్నారు. చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామి రెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కేశవ రెడ్డి కేశవ రెడ్డి,జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు కేషప్ప, నియోజకవర్గ రైతు అధ్యక్షులు వెంకటేశులు, కొత్తపల్లి తిమ్మరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, మహేంద్ర, గాలి బసప్ప, మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి, మోహన్, అప్పారావు నే మకల్లు రమేష్ వన్నల్లి రామస్వామి పాల్గొన్నారు.

వాహన యజమానులకు పోలీసులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-పెనుకొండ: సత్యసాయి జిల్లా పెనుకొండ మండల పరిధిలోని కియా పోలీస్ స్టేషన్ పరిధిలో గల అమ్మవారు పల్లి గుట్టూరు గ్రామాల పరిధిలో జాతీయ రహదారి మీద ఆదివారం రాంగ్ రూట్ లో వాహనాలు నడుపుతున్న వారిని ఆపి కౌన్సెలింగ్ చేసి రోడ్డు భద్రత నిబంధనలు తెలిపి ట్రాఫిక్ నిబంధనలు పాటించని, వారిపై 30 వాహనాలు 30,000 రూపాయలు జరిమానాలు విధించడం జరిగిందనీ కియా ఎస్సై వెంకటరమణ తెలిపారు.

కామ్రేడ్ రమేష్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: సీపీఐ నగర కార్యవర్గ సభ్యుడు రమేష్ ఆకస్మిక మృతి తీరని లోటని ఆపార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు అన్నారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో కామ్రేడ్ రమేష్ కు సీపీఐ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రమేష్ పార్టీ సిద్ధాంతం కోసం రాజీ లేకుండా పనిచేశాడని గుర్తు చేశారు.కార్మిక సంఘంలో చురుకైన పాత్ర వహించడమే కాకుండా ఆటో కార్మిక రంగంలో డ్రైవర్లకు ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించే వాడన్నారు. కామ్రేడ్ రమేష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లీపీర, కార్యవర్గ సభ్యులు మునాఫ్, సుందర్ రాజు, మహిళా సమాఖ్య కమ్మక్క, ఆజాద్ నగర్ కార్యదర్శి ఈశ్వరయ్య, ఎఐటి యుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 10, ఏప్రిల్ 2023

ఘనంగా ఈస్టర్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఏసుప్రభు తన మరణం పై గెలిచి మరణ భయాన్ని తొలగించి సైతానిపై శాశ్వత విజయం పొందిన యేసు ప్రభువు అని పాస్టర్స్ మేషన్, మల్లెల రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఈస్టర్ పండుగ లో దుర్గా నగర్ లో గల చర్చిలో పాస్టర్ మేషన్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఈస్టర్ పండుగ విశిష్టతను తెలుపుతూ క్రీస్తు అనుగ్రహించే నిత్య జీవం మరణ భయాన్ని తీసివేయడం లోకానికే గొప్ప శుభవార్త అని తెలిపారు. ఈ వేడుకల్లో వందలాదిమంది క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

విశాలాంధ్ర-కదిరి: స్థానిక సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతిని జరిపారు. సీపీఐ నియోజవర్గం కార్యదర్శి కదిరప్ప కామ్రేడ్ చంద్రా రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కదిరప్ప మాట్లాడుతూ సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, మహా మనిషి, యావద్ ఆస్తిని

పేదలకు పంచిన త్యాగశీలని అన్నారు. ధనిక పేద తేడాల్లేని సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ఆదర్శమూర్తని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్ వి రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుఉపేంద్ర, మంజు, గుణ శేఖర్, తరుణ్, రవి పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు: వైసీపీ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల పుట్టపర్తి లోనే సత్యమ్మ గుడి వద్ద తమపై జరిగిన ఘర్షణలో వైసిపి నాయకులు నాయకులు కార్యకర్తల పైన చెప్పులు రాళ్లు కర్రలతో దాడులు చేశారన్నారు పోలీసులు కూడా లాఠీ ఛార్జ్ చేసి తీవ్రంగా గాయపరిచారు అన్నారు. గాయపడిన టిడిపి నాయకులు కార్యకర్తలని ఆదివారం గాయపడిన వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించి మిమ్మల్ని అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎస్టి మహిళ పైన కూడా దారుణంగా దాడి చేయడంతో ఆమెకు కాలు విరిగింది అన్నారు మహిళలు అని చూడకుండా వారి పైన దాడులు చేశారన్నారు వారు మా పైనే దాడి చేసి మా పార్టీ నాయకులు, కార్యకర్తల పైన కేసులు పెట్టడం వారికి తగదన్నారు. ఈ ప్రభుత్వం చేసే దౌర్జన్యాలకు భయపడే ప్రసక్తే లేదని నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు కన్వీనర్ రామకృష్ణ టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ఆదిశేషప్ప నాయుడు తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎస్ వంశీ కిషోర్ కిరణ్ షర్ఫుద్దీన్ సఫ్లయర్స్ నాయుడు నల్లమాడ శంకర్ మాధవి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని చిలకం స్వగృహంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యుల నడుమ అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వందలాదిమంది తమ, తమ వాహనాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు చిలకం స్వగృహంలో చేరుకొని వారికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిలకం పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం నియోజకవర్గము నుంచి దాదాపు 100 మంది జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. జనసేన పార్టీలో చేరిన వారిలో పట్టణానికి సంబంధించి రియాజ్ ,ఇబ్రహీం ,అమ్ము, గౌతమ్, ప్రకాష్, శ్రీకాంత్, ముదిగుబ్బ మండలానికి సంబంధించి సాకే నాగేంద్ర, గోసువారి పల్లి ఫక్రుల్లా, అరవాటి విజయ్, కంశాల చైతన్య, సాయికుమార్, తాడిమర్రి మండలం నుండి మోహన్, వెంకటేష్, వీరాంజనేయులు, మస్తాన్, రమణ ఉన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ వద్ద ఉన్నటువంటి అయ్యప్ప స్వామి గుడి వద్ద, సత్య సాయి బాబా వారి చిత్రపటం వుంచి పూజల నిర్వహించి,వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి గ్రామీణ వాసు లకు యాచకులకు నిరుపేదలకు నారాయణ సేవలో భాగంగా సత్య సాయి బాబా తాలూకా అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో 200 మందికి భోజనం,వాటర్ పాకెట్లను అందజేశారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ కి చెందిన యల్లమ్మ క్యాన్సర్ బారిన పడి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకొనుటకు ఆర్థిక ఇబ్బందులతో నిస్స నిస్సహాయస్థితిలో ఉన్న యల్లమ్మ విషయము స్థానిక యువకులు నల్ల చెరువు మండలానికి చెందిన (బెంగళూరు బిల్డర్) పాల్యం సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆయన స్పందించి వైద్యం ఖర్చులకోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం తన మిత్రుడు పీజీ మల్లికార్జున చేత అందించారు. ఆర్థిక సాయం అందించిన పాల్యం సుధాకర్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, అంజనప్ప, అశోక్, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మరణంపై విజయమే ఈస్టర్

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: మరణముపై విజయమే ఈస్టర్ అని పాస్టర్స్ డానియల్, ఏసు రత్నములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని క్రైస్తవ సోదరులందరూ ఈస్టర్ పండుగను తమ, తమ చర్చిలలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగానే పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల ఎస్ఐయు చర్చిలో పాస్టర్ డానియల్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను జరుపుకుంటూ బైబిల్ యొక్క ప్రాధాన్యతను వారు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని సిద్ధయ్యగుట్టలో గల షాలేము ప్రార్థనా మందిరంలో పాస్టర్స్ ఏసురత్నము, ఏలి యాజర్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

రైతులకు సన్మానం

విశాలాంధ్ర - అగళి : నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి డి పార్థసారథి పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సంకల్ప వారోత్సవాల్లో భాగంగా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ రంగ గౌడ్ అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలోని దొడ్డారంగేగౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆదర్శ రైతులకు సన్మానకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అనే మాటను చేతలలో చేసి చూపించిన బిజెపి ప్రభుత్వం ప్రతి రైతుకు ఏడాదికి 6000 రూపాయలు పెట్టుబడి సాయంగా అందిస్తున్నదన్నారు. కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జ్ ఎస్ చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి చిదానంద నాయుడు మెలవయి నాగరాజు విక్టోరియా రాణి వెంకటరామి రెడ్డి రవీంద్ర సుబ్బారాయుడు,ఆనంద్ నాయక్ రమేశ్ పాతప్ప ధనుంజయ కామరాజు హనుమంత రాజు బూత ప్ప లక్ష్మీకాంత,స్థానిక రైతుల రంగనాథప్ప గోవిందరజు నాగరాజు,చిధనండ కుమార్ తదితరులు పాల్గొన్నారు

హిందీ పండిట్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణం లో బోనాల వెంకట నారాయణ హిందీ పండితులు గా దాదాపు 40 సంవత్సరాలుగా సేవలు అందించారని వీరి సేవలు మరువలేమని ధర్మవరం చేనేత మహిళా నేత ఎస్. జయశ్రీ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని యన్ జి ఓ హోమ్ లో దివంగత హిందీ పండితులు బోనాల వెంకట నారాయణ జయంతి సందర్భంగా జరిగిన ఆత్మీయ సంస్మరణ సదస్సు లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వారు చేసిన సేవలను తెలియజేశారు. అదేవిధంగా ఈ సదస్సు లో కంటి వైద్యులు డా. ఎస్. నర్సింహులు, విద్యుత్ రిటైర్డ్ ఇంజినీర్ సురేష్, ఆచార్య బోనాల మారుతీ గోవింద ప్రసాద్, పిట్టా వెంకట శివుడు, దాసరి పురుషోత్తం, దాసరి శ్రీ నివాసులు,పలువురు వక్తలు ఆయన గురించి మాట్లాడారు. అనంతరం మాతృ మూర్తి వెంకట లక్ష్మమ్మ తో పాటు వేదికపై ఉన్న వారిని కూడా నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

వాడ వాడలా ఫెర్రర్ జయంతి

విశాలాంధ్ర-బత్తలపల్లి : ఆర్డీటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఫాదర్ ఫెర్రర్ జయంతి. ఈ సందర్భంగా గ్రామ గ్రామాణ ఫెర్రర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి పూజలు చేసిన అనంతరం వారి వద్ద ఉన్న ఉండిల ద్వారా పగలగొట్టి స్పందించు సహాయం అందించు కార్యక్రమానికి విరివిగా విరాళాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్, సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి స్పెయిన్ దేశస్తులు రీజనల్ డైరెక్టర్ ప్రమీల కుమారి, ఏటి ఎల్ రుక్మాంగద కొన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వ్యతిరేకి మోడీ

కార్మికులను అణచివేస్తున్న ప్రధాని
ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను అణచివేస్తున్నాడని, మోడీ కార్మికుల వ్యతిరేకని ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయి ఆరామంలో ఏఐటీయుసి జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరయ్యారు. సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్మిక ఉద్యోగులపై దాడులు చేస్తున్నాడన్నారు. ఉద్యోగులను తగ్గించి ఉద్యోగులను ఇబ్బందులు గురిచేస్తున్నాడన్నారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా విభజించి కార్మికులకు రక్షణ లేకుండా చేస్తున్నాడన్నారు. అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ వ్యక్తులను మోడీ పెంచి పోషిస్తున్నాడు అన్నారు. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు ప్రైవేటు పరం చేసేందుకు మోడీ ప్రయత్నిస్తున్నాడన్నారు. హిందూపురంలో సూపర్ స్పిన్నింగ్ మిల్లులు మూత వేసి కార్మికుల పుట్టగొట్టాడన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం వందల మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నారని ఇప్పుడు దానిని ప్రైవేటు పరం చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఇదే జరిగితే ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. అంగన్వాడీల రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ మాట్లాడుతూ మహిళా కార్మికులు వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మహిళా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మహిళా కార్మికుల పక్షాన వామపక్ష పార్టీలు ట్రేడ్ యూనియన్లు కలిసి మహిళా కార్మికుల పక్షాన పోరాడుతామన్నారు. కేంద్ర రాష్ట్ర

ప్రభుత్వాలు మహిళా కార్మికులకు కనీస వేతనం, అమలు చేయాలన్నారు. చలో పార్లమెంట్ చలో అసెంబ్లీ మహిళా పక్షాన పోరాటాలు చేసిన ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. మహిళా కార్మికులకు కనీస వేతనం అమలు చేయకపోతే ఉద్యమాలు చేయడానికి వెనకాడమని హెచ్చరించారు. ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి బయన్న, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు ఆంజనేయులు, శ్రీరాములు, బాబు, వినోద్, అంగన్వాడి వెల్ఫేర్ జిల్లా కార్యదర్శి సంపూర్ణమ్మ, ఆశ వర్కర్ల జిల్లా కార్యదర్శి నాగవేణి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర, నాయకులు గౌస్ లాజం తదితరులు పాల్గొన్నారు.

విన్సెంట్ ఫెర్రర్ జయంతి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను పట్టణంలోని ఏఎఫ్ ఎకాలజీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగానే స్పందించి సహాయం అందించు అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమానికి విశాల ఫెర్రర్, బత్తలపల్లి ఆర్డి ప్రమీల, ఎం పి ఎల్ రమేష్, ఎం ఎస్ ఎం ఎస్ లీడర్లు కార్యకర్తలు, సిబి ఓఎ రామకృష్ణ మండల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి విశాల ఫెర్రర్.. విన్సెంట్ ఫెర్రర్ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ రమేష్ మాట్లాడుతూ ధర్మవరం మండల తరఫున స్పందించి సహాయ అందించు అనే కార్యక్రమానికి ఒక లక్ష రూపాయలు దాకా విరాళం సేకరించడం జరిగిందని తెలిపారు.

లేపాక్షి: మండల కేంద్రమైన లేపాక్షిలోని జేఏసి భవనంలో ఆదివారం ఉదయం ఆర్డీటీ సంస్థవ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 103వ జయంతతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జేఏసి నాయకులు ఆంజినరెడ్డి, రామాంజి నేయులు, వేణు, వీరన్న, కృష్ణ, హనుమంతు, నిస్సార్, డిష్ మంజు, శ్యాంసుందరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-గోరంట్ల: క్రైస్తవుల ఆరాధ్య దైవం యేసు ప్రభువు అని అయితే ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చి నిర్మాణం చేపట్టడానికి తన చేతుల మీదుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని పెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఆదివారం క్రైస్తవుల ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని గోరంట్ల మేజర్ పంచాయతీ

పరిధిలోని ఎముకలగుట్లపల్లి రహదారిలోని జగనన్న కాలనీలో క్రైస్తవుల కోసం చర్చి నిర్మాణానికి కేటాయించిన స్థలంలో యెహెూవా నిస్సి మందిరానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ ప్రత్యేక ప్రార్థనలు నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా క్రైస్తవ మతస్థులువిక్టర్, రాజా, విజయ శేఖర్, చంటి,సుధాకర్, తో పాటు తదితరులు ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులకు ఘనంగా సత్కరించారు, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచ్ సరోజా నాగే నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కో ఆప్షన్, అబ్దుల్ జబ్బర్, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాష, సింగల్ విండో అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, రఘురాం రెడ్డి, మేదర శంకర, సచివాలయ మండల కన్వీనర్ సమరసింహారెడ్డి, సత్యనారాయణ, ఫారుక్, సోమశేఖర్, సాయి, లక్ష్మీనారాయణ రెడ్డి,మైనార్టీ సెల్ నజీరుద్దిన్, ఆదమ్ వలి, తో పాటు క్రైస్తవులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర- చెన్నేకొత్తపల్లి : మండల కేంద్రంలో మాజీ వార్డు మెంబర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే రామకృష్ణ, గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తన స్వగృహంలో శనివారం మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం నాయకులు ఆదివారం రామకృష్ణ మృత దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు. రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు తెలుగుదేశం పార్టీ పరిటాల కుటుంబం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాజీ ఎంపీపీ అమరేంద్ర నాయకులు చెన్నకేశవ గౌడ్ లుగు యువత మండల కన్వీనర్ బెస్త నాగార్జున కోళ్ల సూరి తదితరులు పాల్గొన్నారు

అధికారంతో పరిటాల కుటుంబం అభివృద్ధి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: అధికారం ఉన్నంతకాలమూ పరిటాల కుటుంబం అభివృద్ధి చెందింది తప్ప నియోజకవర్గం అభివృద్ధి కాలేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం రామగిరి, కగానపల్లి మండలాల ఆసరా కార్యక్రమం పేరూరులో జరిగింది. ఎమ్మెల్యేతో పాటు ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ... పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి వేల ఎకరాలకు ఎదిగారు. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి. వారు అభివృద్ధి చెందారు తప్ప నియోజకవర్గం అభివృద్ధి లేదన్నారు. మీ ఇంటిబిడ్డగా ఆశీర్వదించి 26 వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. మీ రుణం తీర్చుకునేందుకు గత నాలుగేళ్లుగా ప్రతి నిముషం కష్టపడుతున్నా. మీ అందరి ఆశీర్వాదం, భగవంతుడి దయవల్ల అనేక కార్యక్రమాలు తీసుకొచ్చాం అన్నారు. పరిటాల కుటుంబం అధికారంలో ఉన్న 25 ఏళ్లు రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో అనేక దౌర్జన్యాలు, ఎన్నో హత్యలు, దోపిడీలు, మానభంగాలు జరిగాయి. నేను ఎమ్మెల్యే అయిన నాలుగేళ్లలో జగనన్న ఆశీర్వాదంతో ఎక్కడా దౌర్జన్యం, దుర్మార్గం, దోపిడీ, అరాచకాలు లేకుండా శాంతిభద్రతలను నిర్వహించగలిగా మన్నారు. దివంగత ఎన్‌టిఆర్ నుంచి పార్టీని లాక్కున్న చంద్రబాబు వ్యాపార సంస్థగా మార్చేశాడన్నారు. అనంతరం రామగిరి కనగానపల్లి మండలాలకు చెందిన ఆసరా చెక్కును అందజేయడం జరిగింది కార్యక్రమంలో రామగిరి మండలాలకు చెందిన మండల కన్వీనర్లు జడ్పీ చైర్మన్లు మండల అధ్యక్షుడు తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రయాణికులకు అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రైల్వే స్టేషన్లో శ్రీ సత్య సాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో పాడేరు నుండి పుట్టపర్తికి వెళుతున్న 160 మంది సేవాదళ్ సభ్యులకు ధర్మవరంలోని సత్యసాయి సేవా సమితి వారు భోజన ఏర్పాట్లు తాగునీరును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుట్టపర్తి బాబాకు దర్శనము సేవ కొరకు వెళుతున్న వారందరికీ కూడా భోజన పంపిణీ ఇవ్వడంలో మాకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమానికి దాతలు కూడా సహకరించడం మరువలేనిదని వారు తెలిపారు.

11న శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఉమ్మడి జిల్లాలోని ఎనిమిదో తరగతి బోధించే ఉపాధ్యాయులకు జిల్లా విద్య శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో 11న శిక్షణ తరగతులు నిర్వహించబడునని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల ద్వారా బోధించే ఉపాధ్యాయులు బైజూస్ శిక్షణలో భాగ స్వామ్యులు కావాలని ఈ శిక్షణ తరగతులను ఐదు బృందాలకు విభజించి శిక్షణ తరగతులు జరుగును అని తెలిపారు. డైట్ అధ్యాపకుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆన్లైన్ ద్వారా సమగ్ర శిక్షణ ఇస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధన చేయాలి వంటి వాటిపై శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ సమయాలను సంబంధిత డివైఈవో, ఎంఈఓ ల ద్వారా శిక్షణ సమయాలు తెలుసుకొని ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని నోడల్ ఆఫీసర్ ద్వారా బైజూస్ లింకు పొందాలన్నారు.

ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ను ఆదివారం ఘనంగా నిర్వహించారు, అలాగే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 6 నుంచి 14 వరకు జరుపుకుంటున్న సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు, పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ జీఎం శేఖర్ నాయకత్వంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ రైతు హనుమంత రెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు, తిప్పరాజు పల్లి కి చెందిన రైతు హనుమంతు రెడ్డిని సత్కరించారు. రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు టి శంకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నాగరాజ్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు ముంతాజమ్మ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టా ఖగేంద్ర, మహిళా మోర్చా లక్ష్మీదేవి, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ సదా వెంకటాచలం, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు రామాంజనమ్మ, పాల్గొన్నారు.

ఘనంగా జలది ఉత్సవం

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని కోడి పల్లి గ్రామంలో వెలిసినఆంజనేయస్వామి వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం ఘనంగా జలది ఉత్సవాలు నిర్వహించారు. ప్రతి ఏటా చైత్ర మాసంలో ఈ ఉత్సవాలు జరపడం వస్తుంది. వేకు వజాము నుంచినే స్వామి వారికి సుప్రభాత సేవలు ఉత్సవ మూర్తిని వివిధ పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలతో వాయిద్యాల నడుమ సమీపంలోని నీటికొలను దగ్గరికి తీసుకెళ్లి ఉత్సవమూర్తిని గంగాజలంతో శుభ్రం చేసి వివిధ పూలమాలలో వెండి అభరణాలు ధరింప చేసి పూజలు నిర్వహించారు.

మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర -పెనుకొండ : మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ఆదివారం మండల పరిధిలోని ఎర్రమంచి, సచివాలయ పరిధిలో గల గ్రామాలు కురుబవాండ్లపల్లి, హరిపురం గ్రామాలలో మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లు మరియు కిట్లను పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు డీలర్ మారుతి , సచివాలయ కన్వీనర్ అనిత నాయకులు లింగమయ్య వీర చిన్నప్ప అవర్ల మరియు గృహ సారథులు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నాడని దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఐదో వార్డు పరిధిలోని సమాధి రోడ్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా చైర్పర్సన్ లక్ష్మీనరసమ్మ, మండల కన్వీనర్లు రంగారెడ్డి, నర్సారెడ్డి, వైస్ చైర్మన్ లో లక్ష్మీనారాయణ రెడ్డి, తిప్పన్న, సెట్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు సాయి గీత, నాయకులు గంగాద్రి, గోవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు రూరల్: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు వైయస్ జగన్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని. ఎంపిటిసి భాస్కర్ రెడ్డి.సర్పంచ్ యూసుఫ్ లు పేర్కొన్నారు.ఆదివారం కే పూలకుంటలో జగనన్న నువ్వే మాభవిష్యత్ కార్యక్రమంను కోలాహలంగా నిర్వహించారు. .గృహసారథులు చిన్నప్ప, సులోచన, రామంజినేయులు, వాలంటర్ రియాజ్ పాల్గొన్నారు.

గోరంట్ల: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్నట్లుఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పంచాయతీ పరిధిలోని తిప్పరాజు పల్లి గ్రామంలో గృహ సారథులు, గ్రామ వాలంటీర్లు పంచాయతీ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఇంటింటికి వెళుతూ అక్కా చెల్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, లేదా, జగనన్నను ఆశీర్వదించండి. వైసీపీకే మద్దతు ఇవ్వండి అంటూ సొంతంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా స్టిక్కర్లు అతికిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు, భాగంగా మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, సర్పంచ్ సరోజా నాగే నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సమరసింహారెడ్డి, మేదర శంకర, సాయి, వార్డు సభ్యులు సుభాన్, గంగోలి, మిక్సర్ కృష్ణారెడ్డి, అగ్రి చేర్మెన్ పోతుల రామకృష్ణారెడ్డి, సాయి, అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, రఘురాం రెడ్డి, సుధాకర్, చంద్ర మౌళి, ఆది, బాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు, అదేవిధంగా గ్రామస్తులు గ్రామంలో సిమెంట్ రోడ్డు వేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో వెంటనే సర్పంచ్ సరోజ నాగే నాయక్ ను సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.